నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
11 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# దోమా..దోమా పట్టణాలపై నీకెందుకు ప్రేమ..!

- రహదారుల గోతుల్లో వర్షపు నీరు
- పలుచోట్ల పనిచేయని ఫాగింగ్ యంత్రాలు
- పల్లెల్లో కొరవడిన పారిశుధ్యం
- పట్టణాలపై దండయాత్ర చేస్తున్న దోమలదండు

పట్టణాలు పల్లెలు అనే తేడా లేకుండా డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు ముందుకు కదలకపోవడంతో దండిగా దోమలు చేరి ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి. జనం కంటిపై కునుకు లేక ప్రతి రాత్రి శివరాత్రి లా జాగారం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో ఫాగింగ్ చేయాల్సిన అధికారులు మౌనంగా ఉండి చెలరేగిపోతున్న దోమల దెబ్బకు ప్రజలు అనేక రోగాల బారినపడి ఆసుపత్రుల్లో మంచ మెక్కుతున్నారు. నగదు కొరత చూపి పంచాయతీ అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. పోయిన మురుగు కాలువల రిపేర్లు లేవు. దోమల నివారణకు అవసరమైన ఆయిల్ బాల్స్ కొనడానికీ డబ్బుల్లేవు.. పోనీ మరమ్మతుకు గురైన ఫాగింగ్ మిషన్లు బాగు చేసుకోవడానికి, కూడా నిధులు లేవు.ఉన్నవాటిని వినియోగించడానికి అవసరమైన మందులు, ఇంధనం కొనుగోళ్లకు చిల్లిగవ్వ లేదు. నిధులివ్వండి మహాప్రభో అని మొత్తుకుంటే ఇంటి పన్నుతోముడిపెడుతున్నారు. పన్ను వసూలు చేసి ఆ డబ్బుతో పారిశుధ్యం పనులు చేయండని ఉన్నతాధికారులు సెలవిస్తున్నారు. ఇంకేముంది.. ఇంటి పన్ను వసూలు అయ్యేవరకు ప్రజలపై దోమల దండు దయపెడుతాయా!? నిధులొచ్చే వరకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు ఉపేక్షిస్తాయా...,

**నేటిదినపత్రిక సూర్య, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో**

ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నా కరోనా విపత్తు తరువాత ప్రజారోగ్యం పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించి ఉండాలి. కానీ ప్రభుత్వాధినేత అనుకున్న కొన్ని పథకాల విషయంలో మినహా పాలనా పరంగా మరే విషయాలపైనా దృష్టి సారించడం లేదనే విమర్శలకు జిల్లాలోని పరిస్థితులు బలం చేకూర్చుతున్నాయి. వర్షాకాలం మొదలయ్యింది. ఈ సీజనలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ. పట్టణాలు, పల్లెల్లో నిత్యం పారిశుధ్య చర్యలు చేపడితే తప్ప వ్యాధుల బారి నుంచి తప్పించుకోలేము. ముఖ్యంగా దోమల నివారణ చర్యలు అత్యంత ముఖ్యం. కానీ అది గుంటూరు జిల్లాలో కేవలం కొన్ని ప్రాంతాల్లో మినహా మరెక్కడా దోమల నివారణ చర్యలు మొదలు కాలేదు. ఇదే పరిస్థితులు కొనసాగితే ఇప్పట్లో

మిగతా 3లో..

## వరద ముంపు ప్రాంతాల్లో బ్యాంకుల్లో రుణాలు రీ షెడ్యూల్



- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి
- కృష్ణా నదికి 11.4 లక్షల క్యూసెక్కుల వరద నీరు
- రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లోని బాదితుల అన్నిరకాల బ్యాంకు రుణాలు రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన జిల్లాలో ఇటీవల వచ్చిన వరదలను ప్రకృతి వైపరీత్యంగా ప్రకటించటానికి ప్రత్యేక డిస్ట్రిక్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ)సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో అగష్టు 30,31 తేదీలలో 24 గంటలల్లోనే దాదాపు 27 సెం,మీ భారీ వర్షాలు కురవటం, కృష్ణానదికి అత్యధికంగా 11.4 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావటంతో 10 మండలాలు వరద ముంపుకు గురయ్యాయన్నారు. ముఖ్యంగా కృష్ణ నదికి సమీపంలో ఉన్న కొల్లిపర, తుళ్ళూరు మండలాల్లో లంక గ్రామాలు వరద నీటిలో మునిగిపోయాయన్నారు. జిల్లాలో 33,000 హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం జరగటంతో పాటు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని, పశువులు వరదనీటిలో కొట్టుకుపోవటం, చనిపోవటం జరిగిందన్నారు. చేనేత పరిశ్రమకు సంబంధించి రా మెటీరియల్ పాడైపోవటంతో పాటు, మగ్గాలు దెబ్బతిన్నాయని, చేపల వలలకు నష్టం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి వరద నీరు వచ్చి నాలుగు రోజులు నిలిచి ఉండటం వలన పాక్షికంగా ఇళ్ళు దెబ్బతినటంతో పాటు ఇంటిలో సామన్లు కొట్టుకుపోవటం, మంచాలు, పరుపులు, వాషింగ్ మిషన్లు, ఫ్రిడ్జ లు పాడైపోయాయన్నారు. చిరు, వీధి వ్యాపారుల వాహనాలు, ఆటోలు, కార్లు సైతం వరద ముంపుకు

మిగతా 3లో..

## వరద సహాయక చర్యల్లో కనిపించని వైసిపి

### దళితుల్ని హత్య చేసిన వారికి పదవు ఇచ్చిన జగన్

### మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బుడమేరు వరద బాధితుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం, స్వచ్ఛంద సంస్థలు, తోటి ప్రజలు సహాయక చర్యలు విస్తృతంగా చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసిపి ఎక్కడ కనిపించ లేదని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ విమర్శించారు. మంగళవారం అరండల్ పేట లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుడ మేరు వరద బాధితులకు సహాయం చేయకపోగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలను విమర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ వచ్చి వెళ్ళాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ధ్వంసం కేసులో విచారణ ఖైదీగా జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్ నుపరామర్శిం చేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ వస్తున్నట్లు తెలిసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసి, వైసిపి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జగన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడాన్ని ఇంతవరకు ఖండించ లేదని ఆయన గుర్తు చేశాడు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఎంతవరకు సబబని ప్రశ్నించారు. దళితుడికి శిరోమండనం చేయించిన తోట త్రిమూర్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడని గుర్తు చేశాడు. అదేవిధంగా దళిత డాక్టర్ సుధాకర్ ను నడి రోడ్డుపై ఘోరంగా అవమానించి అతని మరణాన్ని కారణమయ్యాడని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన కార్ డ్రైవర్ చంపే డోర్ డెలివరీ చేస్తే అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అతనిని ప్రోత్సహించాడని వివరించాడు. దళితులను ఇన్ని రకాలుగా అవమానించిన జగన్ మరో దళితుడైన మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఏ విధంగా పరామర్శిస్తాడని ప్రశ్నించాడు. జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్, బీసీ నాయకులు కోటిపల్లి వంశీ యాదవ్ పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ పొన్నూరు ఆధ్వర్యంలోవరద బాధితుల కు చేయూత



**పొన్నూరు మేజర్ న్యూస్:** బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చింతమోటు గ్రామంలో వరద ముంపుకు గురైన బాధితులకు ఇన్నర్ వీల్ క్లబ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో నిత్యావసరాల కిట్లను మంగళవారం అందజేయడం జరిగింది. ఆపదలల్లో ఉన్నవారికి సహాయము,పేద మహిళలకు చేయూత నివ్వడం, పేద విద్యార్థులకు సహాయాన్ని అందించడం ఇన్నర్ వీల్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని క్లబ్ అధ్యక్షురాలు ఎం.సరోజిని ,సెక్రటరీ కొత్తమాసు నగరాజకుమారి లు పేర్కొన్నారు. మహిళలు విద్య వైద్యం సక్రమంగా అందే విధంగా నిర్వహిస్తుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్తమాసు పద్మజ, బి.శబల, ఆలపాటి శారద రోటరీ ప్రెసిడెంట్ రావి రాకేష్ , కొత్తమాసు రామకృష్ణ, అంబటి వేంకటేశ్వర రావు, యానం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**తెనాలి మేజర్ న్యూస్ :** వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి సందర్భంగా, ఈ రోజు ఆ యోధురాలికి నివాళులర్పించుకుందామని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక చాకలి చెరువు వద్ద గల,ఐలమ్మ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమం లో, ఐలమ్మ సేవలను కొనియాడారు.చాకలి ఐలమ్మ .తెలంగాణ సాయుధ పోరాటంలో చూపిన తెగువ తరత రాలకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భముగా పలువురు కొనియాడారు. ఆరోజుల్లోనే దొరల పెత్తనాన్ని ధిక్కరించిన బహుజన ధీర వనితగా ఐలమ్మఅనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తినిచ్చారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ ఆదర్శాలను ప్రభుత్వాలు పాటించాలని కోరుకుంటున్నామన్నారు.

## ఇలా సమస్య, ఆలా పరిష్కారం చూపిన, నాదెండ్ల



**తెనాలి టౌన్ న్యూస్ :** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తెనాలి మం డలం కఠెవరం గ్రామ పంచాయతీ పరిధిలోని అయ్యప్ప స్వామి గుడి, శాంతినగర్ మధ్యన గల ప్రాంతం వర్షపు నీటితో నిండిపోయి ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకులు గౌరవ తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఆహార,పౌరసరఫరాలు, వినియోగదారుల సేవా శాఖ మాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ దృష్టికి సమస్యను తీసుకురావడం జరిగినది. మంత్రి నాదెండ్ల మనోహర్ వెంటనే స్పందించి తక్షణమే నీటిని బయటికి తోడి శానిటైజేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు స్పందించి ఈరోజు మోటార్ ఇంజన్లను ఏర్పాటు చేసి వర్షపు నీటిని బయటకు తొడటం జరిగినది. ఈ సమస్య పరిష్కరించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విజయవాడ వాసులకు గుంటూరు జిఎంసి అండ



**గుంటూరు సిటీ (మేజర్న్యూస్):** విపత్కర పరిస్తితుల్లో ఉన్న విజయవాడవాసులకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు, సిబ్బంది అండగా నిలుస్తున్నారని, వరద ప్రభావిత ప్రాంతాలను పూర్వస్థితికి తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నారని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక పారిశుధ్య పనుల్లో రౌండ్ ది క్లాక్ లో 500 మంది పారిశుధ్య కార్మికులు, ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు, 4 ఈఈలు, 2 ఎస్ఎస్ లు, 6 మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, 12 మంది మేస్త్రీలు, 20 శానిటేషన్ కార్యదర్శులతో పాటు, 15 చెత్త తరలింపు ట్రాక్టర్లు, 4 జెసిబిలు, 4 రోబోలు విధుల్లో ఉన్నాయని తెలిపారు. పారిశుధ్య పనుల్లో భాగంగా రోడ్ల శుభ్రం, నీటిని డ్రైన్లలోకి మరలించడం, డ్రైన్లలో వ్యర్థాలను తొలగించడం, వ్యర్థాల ను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేస్తున్నారన్నారు. తమకు కేటాయించిన ప్రాంతాన్ని వరద ప్రభావితం నుండి సాదారణ స్థితికి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## విజయవాడలో వరద నీటిని తొలగించేందుకు చర్యలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నిలిచిన నీటిని బెయిల్ అవుట్ కి అధిక ప్రాధాన్యతగా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని వరద సహాయ చర్యల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కె.కన్నబాబు తెలిపారు. మంగళవారం గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఉన్న 62వ డివిజన్ లోతట్టు ప్రాంతాల్లో జెట్టింగ్ ఇంజిన్ల ద్వారా నీటిని బెయిల్ అవుట్ చేస్తున్న ప్రాంతాలను ప్రత్యేక అధికారి పరిశీలించి, అధికారులుకు తగు ఆదేశాలు జాఈ చేశారు. తొలుత ప్రత్యేక అధికారి కన్నబాబు గారికి 62వ డివిజన్ లో వరద ప్రభావిత ప్రాంతాలు, నీట మునిగిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్ చేయడానికి ఏర్పాటు చేసిన ఆయిల్ ఇంజిన్లు, చేపడుతున్న పారిశుధ్య పనుల వివరాలను డివిజన్ పర్యవేక్షణ అధికారి, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ వివరించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు ఆధ్వర్యంలో ముంపు లంక గ్రామాల బాధితులకు సరుకుల పంపిణీ




**పొన్నూరు మేజర్ న్యూస్** రోటరీ ఆపద్బంధు కార్యక్రమంలో భాగంగా రోటరీ 3150 ఆధ్వర్యంలో ఇటీవల అకాల వర్షాలకు ముంపుకు గురైన లంక గ్రామాల బాధితులకు రూ 15 లక్షల విలువ చేసే 1600 మందికి నిత్యావసరాల కిట్లను సోమవారం అందజేయడం జరిగింది.. రోటరీ 3150 పరిధిలోని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు ద్వారా 100 కిట్లు అందజేయగా పలు క్లబ్బుల ద్వారా సేకరించిన 1600 కిట్లను వరద ముంపు బాధితులకు అందజేయడం జరిగిందని రోటరీ క్లబ్ పొన్నూరు అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో రోటరీ పలు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా బాధితులను ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు. బాధితులకు ఉపయోగకరమైన నిత్యవసరాలు ఒక్కొక్క కిట్టు సుమారు రూ. 1000 చొప్పున 1600 మందికి కిట్లు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు తుఫానుల సమయంలో నిర్వాసితులకు ఆదుకున్న ఘనత రోటరీ క్లబ్ కు ఉన్నదని ఆయన తెలిపారు. కిట్లు అందజేయటంలో ఆసన్న హస్తం అందించిన సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా రోటరీ సభ్యులు డీజీఈ రాంప్రసాద్, పి డి జి రాజశేఖర్ రెడ్డి , ఈదర చందు , డాక్టర్ విష్ణు బాబు ,పొన్నూరు రోటరీ క్లబ్ సభ్యులు కొత్తమాసు రామకృష్ణ, వెంకటేశ్వరరావు, రెటీనా వీరయ్య, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చోరీ..



**తుళ్లూరు మేజర్ న్యూస్** రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో దొంగతనం జరిగింది.సోమవారం ఉదయం వాచ్ మెన్,పూజారి వచ్చి చూడగా గుడికి ఉన్న రెండు తలుపుల తాళాలు పగలగొట్టి ఉండడంగమనించారు.తలుపులు తెరిచి లోనికి వెళ్లి చూడగా హుండీకి ఉన్న తాళాలు కూడా పగలగొట్టి ఉండడం, నగదు మాయం కావడం చూసి పై అధికారులకు సమాచారం అందించారు. జరిగిన సంఘటనపై గుడి పూజారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో సిఐ వెంకటేశ్వర్లు,ఎ ఎస్ ఐ ఆర్ ఏసురత్నం పూజారులను,అటెండర్, సెక్యూరిటీ సిబ్బందిని విచారించారు. క్లూస్ టీం పగులగొట్టిన గుడి తలుపులు, హుండీని, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించింది. వేలిముద్రలు సేకరించారు. వెంకటేశ్వర స్వామి గుడిని కొంతకాలం క్రితం తిరుమల తిరుపతి దేవస్థానంలో విలీనం చేశారు.విలీనం చేసిన తరువాత 2015 లో కూడా గుర్తుతెలియని వ్యక్తులు గర్భగుడి లోకి ప్రవేశించి వెంకటేశ్వర స్వామి,శ్రీదేవి,భూదేవి విగ్రహాల ముక్కు,చెవులు చెక్కారు.హుండీలో సొమ్ము కాజేశారు.తిరిగి రెండవసారి దొంగతనం జరగడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సరైన భద్రత కల్పించక పోవడం,సిసి కెమెరాలు పనిచేయక పోవడం 12 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉండాల్చి ఉండగా కేవలం గుడి పైన ఒకరు,గుడి కింద ఒక్కరు మాత్రమే ఉండడంతో దొంగతనానికి వీలు కలిగిందని అంటున్నారు. గుడిని టిటిడిలో విలీనం చేసిన తరువాతే దొంగతనాలుఎక్కువగా జరుగుతున్నాయని,స్వామి వారి ముక్కు,చెవులు చెక్కి సొమ్ము చోరీ చేసిన కేసులో నిందితులను నేటి వరకు పట్టుకోలేక పోయారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గుడి నిర్వహణలో టిటిడి వైఫల్యం వల్లనే దొంగతనాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలు కూడా పనిచేయట్లేదు అని పలుమార్లు గ్రామస్తులు టీటీడీ కి ఫిర్యాదుచేసారు. ఇప్పటికైనా స్పందించి కనీస భద్రత చర్యలు తీసుకోవాలనిమండల ప్రజలు కోరుతున్నారు.

## ముంపుగ్రామాలకు, భారీ సహాయం అందించిన రోటరీ క్లబ్



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో. రోటరీ 3150 డిస్టిక్ గవర్నర్ శరత్ చౌదరి ఆదేశాలతో డిస్టిక్ లోని 23 క్లబ్బులు సహకారంతో సుమారుగా 25 లక్షల రూపాయల ఖరీదు చేసే నిత్యవసర సరుకులు కిట్లు తెనాలికి చేరవులోని కొల్లూరు భట్టిప్రోలు మండలంలోని 10లంక గ్రామాలలో బాధితుల కు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి, పిడుగురాళ్ల క్లబ్ చొరవ తో 23 క్లబ్బులు సహకరించి చేసిన ఈ కార్యక్రమానికి 3150 డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ ఎస్వి రాంప్రసాద్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ తాళ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ విష్ణు ముఖ్య అతిథులుగా , వివిధ క్లబ్బు ల రోటరీ సభ్యులు పాల్గొన్నారు, తెనాలి రోటరీ క్లబ్ నుండి అధ్యక్ష కార్యదర్శులు ఈదర శ్రీనివాసరావు, దేవయజనం మురళీకృష్ణ, ఈదర వెంకట పూర్ణ చంద్, గుత్తా వెంకటరత్నం,కన్నెగంటి మురళీకృష్ణ, డాక్టర్ దూళిపాళ్ల రవీంద్రనాథ్ జీవి నారాయణ చేతన్ రాజ్ కొఠారి, పావులూరి రాంబాబు, ఆలపాటి వెంకట్రామయ్య, రాజశేఖర్ రెడ్డి గుమ్మడి ప్రసాద్ ఆలపాటి కిరణ్ చౌదరి, కాకుమాను ఉపేంద్ర, జాస్తి నరేంద్ర, మల్లాది అర్జున్, కుర్ర శ్రీనివాసరావు, వేంపాటి హరిప్రసాద్, తదితర సభ్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ధన రూపేనా పనుల రూపేనా సహకరించిన సభ్యులందరికీ ఇంటర్ క్లబ్ రిలేషన్ జోనల్ చైర్ ఈదర వెంకట పూర్ణ చంద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరద బాధితులకు హార్వెస్ట్ ఇండియా సేవలు అభినందనీయం.. ఎమ్మెల్యే నక్కా



**గుంటూరు మేజర్ న్యూస్:** ఇండియా ఆదుకోవడం ప్రశంసనీయమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు హార్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో కొల్లూరు మండలం చింతలలంక పెదలంక గ్రామాల్లో 700 మంది వరద ముంపు బాధితులకు నిత్యవసరాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ బాబు మాట్లాడుతూ గత 30 సంవత్స రాలకు పైగా హార్వెస్ట్ ఇండియా సంస్థ ద్వారా పేద వృద్ధ వితంతువులకు అనాధలకు ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు లంక గ్రామాల్లో ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన హార్వెస్ట్ ఇండియా ముందుండి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టిన హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా హార్వెస్ట్ ఇండియా వ్యవస్థాపకురాలు లలితమ్మ ను ఆదర్శంగా తీసుకుని తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు లంక గ్రామాల్లో ఎప్పుడు వరదలు వచ్చిన తాము నిత్యవసరాలు మందులు పంపిణీ చేసి తమ వంతు సహకారం అందిస్తున్నట్టు వెల్లడించారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ మైనే మురళి కృష్ణ సుద్ధపల్లి నాగరాజు పాస్టర్ పల్లె ప్రకాష్ పాస్టర్ ప్రసాద్ శౌరి పరంజ్యోతి వరప్రసాద్ కొండముది బోసు పాస్టర్ రవీంద్ర ఇంకా పలువురు కె ఎస్ కె టీం పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డ్రై రేషన్ పంపిణీ



**తెనాలి టౌన్ న్యూస్:** రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి వారి ఆధ్వర్యంలో,10-09-2024 మంగళవారం ఉదయం 11.30లకు కటివరం గ్రామపంచాయతీ, ఎడ్ల లింగయ్య కాలనీనందు వర్షంలో మునిగిన, 15కుటుంబాలకు డ్రై రేషన్ పంపిణి ని రెడ్ క్రాస్ చైర్ పర్సన్ శ్రీమతి ముమ్మానేని భానుమతి, ఆధ్వర్యంలో జరిపారు.ఈ కార్యక్రమం నందు కొండ్రెడ్డి రాంబాబు, కఠివరం గ్రామ పంచాయతీ సభ్యుడు,నాగం వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బండికళ్ళ కృష్ణ ప్రసాద్, కటివరం గ్రామపంచాయతీ సభ్యుడు ,మంచాల సురేష్,దో ఏవీఎస్ పవన్ కుమార్, ఉదయ్, పటాన్ భాష, రెడ్ క్రాస్ మెంబర్ చలపతి, తెనాలి రెడ్ క్రాస్ ట్రెజరర్ నాళం శ్రీమన్నారాయణమూర్తి మొదలగు వారు పాల్గొన్నారు

## కరుణాచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత



**గుంటూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల ప్రాంతాల ప్రజల సహాయార్థమై సుమారు 50,000 విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు కొమరాల ఏసుదాసు తెలియజేశారు. ఈ సందర్భంగా కొమరాల ఏసుదాసు మాట్లాడుతూ ప్రకృతి ప్రకోపించడంతో విపత్కర పరిస్థితి నెలకొన్నాయని ఈ పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ మానవీయ కోణంతో ఆలోచించి వారి వంతుగా సహాయ సహకారాలు అందించి బాధితులకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గత 2 సంవత్సరాల నుండి కరుణా చారిటబుల్ ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవటం తన మనసుకు ఎంతో ఆనందంగా ఉందని కొమరాల ఏసుదాస్ పేర్కొన్నారు. కొమరాల సురేష్, కొమరాల సుధాకర్ , ఏ.వి.సరోజిని , సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాలు ఆధ్వర్యంలో చుండూరు అమరవీరులకు నివాళి



**గుంటూరు,మేజర్ న్యూస్:** భీమ్ సేన సేవాదళ్. చారువాక యువజన సంఘం. సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం. వద్ద చుండూరు పల్లె వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 33వ స్మారక సభ జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా అనిల్ కుమార్ చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించారు అనంతరం మాల మహాసభ అడ్వైజర్. నరేంద్ర సుధాకర్ మాట్లాడుతూ చుండూరు ఉద్యమం లో కీలకపాత్ర పోషించిన కుమ్మర్ల అనిల్ కుమార్ ని పోలీసుల బూటకపు ఎన్కౌంటర్ చేసి33 సంవత్సరాలు గడిచినా ముద్దాయిలకు శిక్ష పడకపోవడం అన్యాయం అని అన్నారు.డాక్టర్ ఎంద్రపాటి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు దళితుల ను ఓటూ బ్యాంకులు గా చూడటం మానుకోవాలి అని తెలిపారు.రాబోయే తరం రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. భీమ్సేన సేవాదళ్. అధ్యక్షుడు నలుపు నీలాంబర మాట్లాడుతూ. యువకులు అనిల్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని పల్లెను కాపాడుకొని పల్లె వేరు లాగా ఉండాలని రానున్న రోజుల్లో ఓటుని ఆయుధంగా మడుచుకొని రాజ్యాధికార దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చారువాక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నం డేవిడ్ విలియమ్స్. అంబేద్కర్ సేవ సంస్థ అధ్యక్షులు జజారి మనోజ్ కుమార్. రాము. భారత సమాజ్ పార్టీ నాయకులు మంచాల జోసెఫ్. జాతీయ ప్రజా సంఘాల నాయకుల నాముతోటి ఉదయ్ శంకర్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బత్తుల అనిల్ దళిత మహాసభ నాయకుడు నక్కల ఫిలిప్ కారం శెట్టి గోపి మాదాసు విజయరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# దోమా... దోమా..! పట్టణాల పై ఎందుకంత ప్రేమ..!!

(మొదటిపేజీ తరువాయి)

మొదలయ్యే అవకాశమే లేదు. కారణం నిధుల కొరత. మురుగు కాల్వలు శుభ్రం చేయడానికి దోమల నివారణ చర్యలు చేపట్టడానికి మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత తీవ్రంగా ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదు. మున్సిపాలిటీల్లో, పంచాయతీల్లో పైసా లేదు.దోమల నివారణ చర్యలు పూజ్యం నరసరావుపేట మున్సిపాలిటీలో సరైన ఫాగింగ్ మిషన్లు లేవనే ఆరోపణలు వస్తున్నాయి జనాభా అవసరాలను బట్టి ప్రస్తుతం తెనాలి సిటీకి. , మరొక ఫాగింగ్ యంత్రం అవసరమని ప్రజానీకం కోరుతోంది. ఉన్న ఫాగింగ్ యంత్రం సక్రమంగా పని చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు.. ప్రతి నాలుగు వార్డులకు ఒక ఫాగింగ్ యంత్రం అవసరమని భావిస్తున్నారు. . ఆ లెక్కన జిల్లా కేంద్రం గుంటూరు పట్టణం వ్యాప్తంగా ప్రతి వీధిలో ప్రతి పది రోజులకు ఒకసారి ఫాగింగ్ జరగాలి. అది జరగడం లేదు. అసలు చాలా ప్రాంతాల్లో ఇప్పటివరకు ఒకసారి కూడా ఫాగింగ్ జరగలేదు.

ఏ కౌన్సిలర్ పరిధిలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నాయో కూడా స్థానికులకు తెలియడం లేదు.హ్యాండీ ఫాగింగ్ మిషన్లు కూడా అవసరం.. పాతవి ఏవైనా ఉంటే వాటిని మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.. గుంటూరు జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల విషయానికి వస్తే దోమల నివారణ చర్యలు దాదాపుగా పూజ్యమనే చెప్పాలి. ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక హ్యాండీ ఫాగింగ్ మిషన గతంలో ఇచ్చినట్లు తెలుస్తోంది వీటిలో ఎన్ని ఉన్నాయో, ఎన్ని పనిచేస్తున్నాయో స్పష్టంగా చెప్పలేం కానీ అత్యధిక శాతం పంచాయతీల్లో ఫాగింగ్ జరగడం లేదని మాత్రం వాస్తవం. పంచాయతీల్లో నిధుల కొరతే ఇందుకు కారణం. ఇంటి పన్నులకు లింకువర్షాకాలంలో పారిశుధ్యం మెరుగు, ముఖ్యంగా దోమల నివారణకు గతంలోప్రతిపంచాయతీకిఎంఆర్‌హెచఎంనిధులనుంచి10వేలరూపాయలు మంజూరు చేసేవారు. మూడేళ్లుగా ఈ నిధులు మంజూరు చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పంచాయతీ నిధుల నుంచే ఖర్చు చేసుకోవాల్సి వస్తోంది. నిధులమాటెత్తితే ఇంటిపన్నులకులింకుపెడుతున్నారు. ఇంటి పన్నులు వసూలు చేయండి... ఆ నిధులను దోమల నివారణకు ఖర్చు చేసుకోండి అని తెగేసి చెబుతుండటంతో కార్యదర్శులు ప్రజలపై పడుతున్నారు. పంచాయతీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి పల్లెల్లో ఇంటి పన్ను వసూలు గురించి పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. కానీ ఇప్పుడు పాత బకాయిలతో సహా చెల్లించమని ప్రజలపై ఒత్తిడి తెస్తున్నారు. ఇంటి ముందు మురికి కుంటలు శుభ్రం చేయమని అడిగితే ఇంటి పన్ను కట్టమని అడుగుతుండటంతో ఎందుకొచ్చిన గొడవ అని ప్రజలుమౌనంవహిస్తున్నారు.కొన్నిపెద్దపంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు చేసి, అరాకొరగా అయినా దోమల నివారణ చర్యలు చేపడుతున్నారు.

పెరుగుతున్న మలేరియా కేసులుజిల్లాలోఏఆసుపత్రినిపరిశీలించినజ్వరపీడితుల సంఖ్య భారీగా కనిపిస్తోంది. చేబ్రోలు., దుగ్గిరాల, తెనాలి, మంగళగిరి, మేడికొండూరు, తాడేపల్లి, తుళ్లూరు తో పాటు ఇతర మండలాల్లో మలేరియా కేసులు నమోదు అవుతున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం మలేరియా కేసులు నామమాత్రంగా ఉన్నా, ప్రైవేటు ఆసుపత్రుల సమాచారం మేరకు మలేరియా కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు చెబుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు పారిశుధ్యంపై ముఖ్యంగా దోమల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోని పక్షంలో జిల్లావాసులు రోగాలతో పడకేసే ప్రమాదం ఉంది.

**తెనాలి లో చర్యలు శూన్యం**

తెనాలి లో దోమల నివారణకు అధికారులు చేపట్టిన దాఖలాలు లేవు. ఫాగింగ్ మిషన్లు 6 ఉండగా అవన్నీ మరమ్మతుకు గురయ్యాయి. దోమల ఉత్పత్తికి కారణమైన లార్వాను నివారించేందుకు మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయడంలేదు. అంతేగాక దోమల నివారణ మందు స్ప్రే చేస్తున్నామని చెబుతున్నా అదెక్కడా కనిపించడం లేదు. మరోవైపు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు పారుదల ఏటవాలుగా సాగదు. నిత్యం కాలువల్లో చెత్తా చెదారం తొలగిస్తూ అప్పుడప్పుడు పూడికతీస్తేనే మురుగు పారుదల జరుగుతుంది. అయితే 15 రోజులకోసారి కూడా పూడిక తీయకపోవటంతో మురుగు నిల్వ ఉండి దోమల ఉధృతి పెరుగుతోంది

**పొన్నూరులో నిధులు లేక..**

పొన్నూరు పట్టణంలో పారిశుధ్యం పడకేసింది. ఇటీవల పారిశుధ్య కార్మికుల సక్రమంగా పనిచేయకపోవడంతో కాలువల్లో మురుగు పేరుకుపోగా పరిస్థితిని చక్కదిద్దే చర్యలు లేకపోవటంతో అనేక ప్రాంతాలలో కాలువలు నిండిపోయి రోడ్లపైనే మురుగు ప్రవహిస్తోంది. మరోపక్క కాలువల్లో పేరుకుపోయిన మురుగుతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల నివారణకుమురుగుకాలువల్లో ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని పూర్తిగా మర్చిపోయిన అధికారులు కనీసం ఫాగింగ్ కూడా చేయడం లేదు. ఫాగింగ్ యంత్రాలు ఉన్నా ఇందనం కొనుగోలుకు నిధుల కొరత ఉన్నట్లు అధికారులుచెబుతున్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యవసర సేవలకు సాధారణ నిధులనువినియోగించుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రయత్నం జరగడం లేదని ప్రజలు వాపోతున్నారు

**మంగళగిరి లోనూ అంతే! ..** మంగళగిరి మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నా సక్రమంగాఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. కనీసం మురుగు గుంతల్లో ఆయిల్‌బాల్స్ కూడా వేయకపోవడంతో దోమల ఉధృతి ఎక్కువగా ఉంది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా పారిశుధ్యం మెరుగుదలకుఅధికారులు స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారులు డ్రైనేజీలు, పారిశుధ్యం మెరుగుదల, దోమల వ్యాప్తి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజానీకం కోరుతోంది.

## వరద ముంపు ప్రాంతాల్లో బ్యాంకుల్లో రుణాలు రీ షెడ్యూల్

(మొదటిపేజీ తరువాయి)

కొట్టుకుపోవటంతో పాటు పాడైపోయాయన్నారు. ముంపు ప్రాంతాల్లో పునరావాస, సహాయ చర్యలు పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో బాధితులు వరద వలన చాలా నష్టం జరిగిందని పంటలకు, చిరు వ్యాపారాలకు, ఇతర అవసరాలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు చెల్లింపుల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందని కొంత సమయం కావాలని కోరటం జరిగిందన్నారు. జిల్లాలో వరద ముంపు వలన జరిగిన నష్టం ప్రకారం ప్రకారం ప్రకృతి వైపరీత్యంగా ప్రకటిస్తూ ప్రత్యేక డీసీసీ సమావేశం తీర్మానించటం జరుగుతుందన్నారు. అందువలన బాధితుల పంట రుణాలు, స్వల్పకాలిక రుణాలు, వివిధ పథకాల ద్వారా స్వయంసహాయక సంఘాలకు, ఎంఎస్ఎంఈలకు ఇచ్చిన రుణాలను ఆర్బీఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి అదనపు వడ్డీ లేకుండా బ్యాంకులు రీ షెడ్యూల్ చేయాలన్నారు. వరద బాధితులకు సంబంధించిన పీఎంజెజెబీవై, పీఎంఎస్బీవై, వాహనాల ఇన్సూరెన్స్, ఇంటి రుణాల తదితర క్లెయిమ్ బ్యాంకర్లు సత్వరమే పరిష్కరించాలన్నారు. వరద వలన వీకర్ సెక్షన్స్ కు చెందిన ప్రజల చిరు వ్యాపారాలు, జీవనోపాధులకు నష్టం జరిగినందున తిరిగి వారు వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆర్ ఎం జవహర్, నాబార్డు డీడీఎం శరత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, వివిధ బ్యాంకుల ఎగ్జిక్యూటీవ్స్, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## గ్రామసింహాలను అరికట్టలేరా?

**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలిలో వీధి కుక్కలు ప్రజలనుతీవ్రభయభ్రాంతులకు గురుచేస్తున్నాయి.పిల్లలు, పెద్దవాళ్ళుమహిళలూఎవరైనా ఒంటరిగా వీధిలో వెళ్తే చాలు వెంటనే వారిపైకి పెద్దగా అరుస్తూ వొచ్చికరుస్తున్నాయి, అందువలన పిల్లలు ఒంటరిగా స్కూల్ కి నడిచివెళ్లిన, అలాగే వీధిలోకి ఆడుకోవడానికి వెళ్లినప్పుడు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తెల్లవారు ఝామున వాకింగ్



ఛేయవసినవారు అలవాటుగా పేపర్ ఇంటింటికి తిరిగి పేపర్ వేసే బాయిస్ భయానికి గురౌతున్నారు. సాథారణంగా కుక్కకు ఆపరేషన్ చేయగానే వారికి ఆ యవ్వన శక్తి తగ్గిపోయి ప్రశాంతంగా తమ జీవనాన్ని కొనసాగిస్తాయి అని వెటర్నరీ డాక్టర్లు అంటుంటారు, కాని తెనాలి లో వెంటబడే కుక్కలు ఆపరేషన్ చేసిన పిదప చెవుల ట్యాగులతో ఉన్నవే వెంటబడి తరమటం కరవటం చేస్తున్నాయి.దయచేసి మునిసిపాలిటి వారు వెంటనే స్పందించి వీటికి పరిస్కారం చూపుతారని తెనాలి పౌరులు వేడుకుంటున్నారు.

## స్వర్ణపురి కపుల్స్ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం



**పొన్నూరు మేజర్ న్యూస్:** వరద బాధితుల సహాయార్థం వెల్లటూరు దగ్గర కిష్కిందపాలెం గ్రామంలో స్వర్ణపురి కపుల్స్ పొన్నూరు మరియు బాపూజీ హిందీ విద్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు టవల్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది కార్యక్రమంలో వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో వేమూరి ఎమ్మెల్యే గారు నక్కా ఆనందబాబు బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ , వాసవి క్లబ్ జోన్ చైర్మన్ భవిరిశెట్టి శ్రీదేవి , వా సవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ చీమకుర్తి నాగేంద్రరావు, ఆలపాటి వెంకటేశ్వర గుప్తా , జై సేన్ గుప్తా , మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ బొలిశెట్టి రోశయ్య గుప్త , వాసవి క్లబ్ స్వర్ణపురి కపుల్స్ సెక్రెటరీ పోలిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ మహిళలను, బిజెపిని విమర్శించడం తగదు.. పలువురు బిజెపి శ్రేణులు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, లోక్ సభ ప్రతిపక్షం లీడర్ రాహుల్ గాంధీ డల్లాస్ (యూఎస్ఏ) లో భారతీయ మహిళల గురించి భారతీయ జనతా పార్టీ గురించి చేసిన తప్పుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గుంటూరు మహిళా మోర్చ అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరి అన్నారు. గుంటూరులోని యోగి భవన్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళల కోసం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అందులో భాగంగా పుట్టిన పసికందు మొదలుకుని పెద్దయ్యే వరకు బచావో బేటి పడావో కార్యక్రమంను, స్వచ్ఛభారత్ అభియాన్ ను మహిళల యొక్క స్వాభిమానాన్ని కాపాడేలా మరుగుదొడ్లను నిర్మించడం, ఎంతో మంది మహిళల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన జన్ధన్, ఇవే కాకుండా డ్వాక్రాసంఘాలు విశ్వకర్మ యోజన ఇలా చెప్పుకుంటూ వస్తే మహిళల అభివృద్దే లక్ష్యంగా బిజెపి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోందని వెల్లడించారు. బిజెపి నిత్యం మహిళల పక్షానే ఉంటుందని వారి అభివృద్ధి, దేశాభివృద్ధిగా భావిస్తున్న ఆదర్శ ప్రధానమంత్రి మోడీ అని కొనియాడారు. మహిళా మోర్చా కోశాధికారి డాక్టర్ స్రవంతి. సిహెచ్ మాట్లాడుతూ నిజంగా మహిళలు వంటింటికే పరిమితం కావాలని అనుకుంటే ఎందుకు 33% రిజర్వేషన్ ని మోడీ తీసుకువస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా సభ్యులు గాయత్రి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపుతో వరద బాధితులకు భారీగా నిత్యవసరాలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విజయవాడ వరద బాధితులను ఆదుకోవటం కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపుతో దాతలు పెద్దఎత్తున ముందుకు వచ్చారు. దీంతో మంగళవారం. భారీగా నిత్యవసరాలు, దుప్పట్లు, చీరలు దాతలు ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఒక్క పిలుపుతో పశ్చిమ నియోజకవర్గములోని దాతలు పెద్ద ఎత్తున ముందుకు రావటం అభినందనీయమని, దీనికి తానూ వారికి ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. 15 లక్షల రూపాయల నిత్యావసరాలను, దాదాపు 2000 కుటంబాలకు అందేటట్లు, వీటిని ఒక కిట్ల మాదిరిగా తయారు చేసి బుధవారం విజయవాడ వరద ప్రభావిత ప్రాంతా ల్లో పంపిణి చేయటం జరుగుతుంది. సాటి మనిషికి కష్టమంటే,వారికి అండగా మేము ఉంటాము అని ముందుకు రావటం అభినందనీయమన్నారు.

## వరద ప్రాంతాల్లో కొనసాగుతున్న విజ్ఞాన్ విద్యార్థుల సర్వే



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడలోని వరద ప్రాంతాల్లో వరుసగా నాలుగవ రోజు వరద సహాయక సర్వే లో పాల్గొన్నారని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన 300 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఐదు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని వాంబే కాలనీ రోడ్, శాంతి నగర్, డిస్నీ లాండ్ రోడ్, పైపుల్ రోడ్, అజిత్ సింగ్ నగర్, అంబేద్కర్ ఇన్నర్ రింగ్ రోడ్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, ఫైర్ స్టేషన్ రోడ్, సుందరయ్య నగర్, తోట వారి వీధి, సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పిఎన్టి నగర్ కాలనీలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అనే విషయాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వం అందించిన గూగుల్ లింక్ లో అప్డేట్ చేస్తున్నారని పేర్కొన్నారు.

## అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పది : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



దానాలలో అనేక రకాలు ఉన్నా, అన్నిట్లోకి అన్నదానం మహాదానమని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని శారదా కాలనీ, వేణుగోపాల్ రావు నగర్, మద్దిరాల కాలనీ, మొదలైన చోట్ల వినాయక విగ్రహాల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పంచిపెట్టారు. చేపట్టే ఏ పనికైనా విఘ్నలు రాకుండా ఉండాలని వినాయకునికి మొదటి పూజలు చేస్తారని, తెలుగు ప్రజలందరికీ ఈ సంవత్సరం ఎటువంటి విగ్నాలు లేకుండా చూడాలని కోరుకున్నారని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఆ విగ్నేశ్వరుని కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే నసీర్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, మహంకాళి నరసింహారావు, బాజీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట రావిపాడు రోడ్డు లోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్.యస్.యస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్.యస్.యస్ కో- ఆర్డినేటర్ దివ్య తేజో మూర్తి హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ నేటిదినపత్రిక సూర్య కు తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్.యస్.యస్ విభాగాల పరిశీలనలో భాగంగా వాగ్దేవి కాలేజికి వచ్చి ఎన్.యస్.యస్ వాలంటీర్లతో, ఎన్.యస్.యస్ ఆఫీసర్స్‌తో సమావేశమయ్యారని పేర్కొన్నారు. ఎన్.యస్.యస్ తరపున చేపట్టవలసిన కార్యక్రమాల గురించి అక్కడి వారికి వివరించి అనంతరం కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వర రావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లీలావతికి పుట్టినరోజు శుభాకాంక్షలు : జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి పుట్టిన రోజు సందర్భంగా రైల్వే స్టేషన్ నందు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు మొక్కలు నాటారు. ముందుగా తన నివాస గృహంలో ఎస్ శివశక్తి లీలాంజన ఫౌండేషన్ చైర్మన్ లీలావతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారు అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆమెను ఉద్దేశించి జీవి ప్రసంగించారు. నా ఎదుగుదల విషయంలో ప్రతి ఒక్క అడుగులోనూ నా భార్య లీలావతి కృషి ఎంతైనా ఉందని ఆమె నా భార్య దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలి పిన ఆయన సేవా కార్యక్రమాలలో ఆమె ముందుంటుందని నియోజకవర్గ అభివృద్ధిలో నా కుటుంబ సభ్యులు అన్ని విధాల సహకరిస్తూ ఎల్లవేళలా ముందు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పలు స్వచ్ఛంద సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## శానిటేషన్ నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు : డి.పి.ఓ



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ భారీ వర్షాలకు వరదకు ముంపు అయిన గ్రామ పంచాయతీలకు విరాళం ప్రకటించి ఆ మొత్తాన్ని నీరుగా పంచాయతీ ఖాతాలోకి జమ చేసిన ఘనత ఉపముఖ్యమంత్రి పవన కళ్యాణ్ కు దక్కుతుందని పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మాచవరం మండలం తాడూట్ల గ్రామపంచాయతీ, వేమవరం గ్రామపంచాయతీ లకు ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు అని ఆయన అన్నారు. గోవిందపురం గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యల గురించి మాట్లాడగా గోవిందపురం గ్రామానికి నూతన పంచాయతీని ఏర్పాటు చేయాలని, శానిటేషన్, వీధిలైట్లు లేవని తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. డి.పీ.ఓ తో పాటు యు. ఓ.ఆర్. డి.వెంగళరావు, సర్పంచులు దొండేటి కృష్ణారెడ్డి, కనకా రెడ్డి, పెరుగు రోశయ్య, మొర్జంపాడు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారం బ్రహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కే.సురేఖ, శ్రీనివాసరావు, వెంకటస్వామి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం నెల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం సర్పంచుల ఒక నెల గౌరవ వేతనం రూ.3,92,91,000 ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వరద ప్రాంతంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని సీఎం రిలీఫ్ ఫండ్ కు మంగళవారం అందజేశారు. ఈ మేరకు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి సర్పంచ్ల ఒక నెల గౌరవ వేతనాన్ని తీసుకోవాలని కోరుతూ పవన్ కళ్యాణ్.కి అంగీకార పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కృష్ణా నది వరదలు, వర్షాభావం తో అనేక జిల్లాలో అతలాకుతలం అయ్యాయి. సుమారు 400 గ్రామపంచాయతీలు వరదల్లో నష్టపోయాయి,ఈ గ్రామ పంచాయతీలకు పవన్ కళ్యాణ్ సొంత నిధులతో గ్రామపంచాయతీకి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు .ఇదే స్ఫూర్తితో సర్పంచుల గౌరవ వేతనాన్ని ఒక నెల సీఎం సహాయ నిధికి ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం వల్ల గ్రామ పంచాయతీ వ్యవస్థ, గ్రామపంచాయతీలు నిర్వీర్యం అయ్యాయి., నూతన ప్రభుత్వం ఐదవ ఆర్థిక సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని, సర్పంచ్ల గౌరవ వేతనం పెంచాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్, గ్రీన్ గార్డుల జీతాలను కేంద్ర ప్రభుత్వం మే భరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ నిధులను సర్పంచుల ఆధ్వర్యంలోని జరిగే విధంగా కృషి చేయాలని ,గ్రామ పంచాయతీలకు రావలసిన సర్ చార్జి, సేనరేజీ గ్రాండ్లను రెగ్యులర్గా గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని, తదితర సమస్య లపై పవన్ కళ్యాణ్ కి వివరించారు. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్ త్వరలో సచివాలయంలో సర్పంచులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ,సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి కృష్ణమోహన్, సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నాగమణి ,అశోక్ ,శ్రీరామ్ మూర్తి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరదబాధితులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భారీ విరాళం

### సీఎం సహాయ నిధికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** విజయవాడ వరదబాధితుల సహాయార్థం భారీ విరాళాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రకటించారు. సర్వం కోల్పోయి ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న వరబాధితులను ఆదుకోవడానికి తన శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ, శివశక్తి ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షలు సాయం అందిస్తా మన్నారు. త్వరలోనే సీఎం చంద్రబాబును కలిసి రూ.25 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో సీఎం సహాయ నిధికి అందిస్తామన్నారు. మంగళవారం విజయవాడ వరద బాధితుల కోసం బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ పలువురు నాయకులు విరాళాలు సేకరించి నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. ఆ నిత్యావసర సరుకుల వాహనాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు జెండా ఊపి ప్రారంభించారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి వాహనాలను విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ విజయవాడ వరద విలయం, బాధితుల దయనీయ పరిస్థితులు తన మనసును ఎంతో కలిచి వేశాయన్నారు. అందుకే వారికి తనవంతు చేతనైన సాయం చేయాలని రూ. 25 లక్షల రూపాయలు విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో బొల్లాపల్లి, మూగచింతలపాలెం, మాలపాడు, గంగులపాలెం గ్రామాల నుంచి విరాళాలు సేకరించి విజయవాడ వరద ముంపునకు గురై నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు విరాళాలు సేకరించి 40 క్వింటాళ్ల బియ్యం, కందిపప్పు, పామాయిల్‌ను బాధితుల కోసం పంపారన్నారు. విరాళాలు సేకరించిన బొల్లాపల్లి కోటేశ్వరరావు, సుభాని, జానీబాషా, మన్నెయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, షేక్ మౌలాలి, రంగయ్య, తదితరులను అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి సహాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి సేవాభావాన్ని ప్రతిఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, ఆరెకట్ల వాసుదేవరెడ్డి, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిశెట్టి రంగయ్య, హనుమా నాయక్, బా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోటేశ్వరరావు, ఏడుకొండలు, రామచంద్రయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా లీలావతి జన్మదిన వేడుకలు





**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలం లోని విఠంరాజు పల్లె గ్రామంలో గల సెయింట్ అన్స్ ఉషోదయ లోయల స్కూల్‌లో వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు పి.వి సురేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జున రావు తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి ఆది నుండి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాజకీయాలలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని భర్తకు అండగా ఉంటూ ప్రజల మనలను పొందడంలో ఆమెకి ఆమెజాడిగా నిలిచారని కొనియాడారు. భర్త అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని విధాల సహకరిస్తూ అభివృద్ధిలోనూ తోడ్పడునందించడంతోపాటు శివశక్తి నీలాంజన్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామాల్లోని ప్రజలు మొదలుకొని నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబాంలో తోడ్పడునందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయుకులు సైదా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల వినాయకుని వద్ద చిన్నారుల భరతనాట్యం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేట బాలమ్మ బజార్ నందు బాల వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు మూడవరోజు కార్యక్రమంలో 36 మంది బాలికలచే భరత నాట్యం కార్యక్రమాన్ని అత్యంత వైభవ్వేతంగా కనుల పండగగా నిర్వహించారు. కార్యక్రమం నందు మహిళా భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు చిన్నపిల్లల నిర్వహించిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకున్నాయి విగ్రహ దాత అన్నయ్య ఆళ్ల మన్నయ్య నిర్వహికులు ఇమ్మడిశెట్టి నాగేశ్వరరావు లడ్డు దాత కిల్ల లక్ష్మణ్ వస్త్ర దాత జక్కా ఏడుకొండలు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు కమిటీ వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# తప్పు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

- పజలిచ్చిన అధికారాన్ని ప్రజల కోసమే వినియోగిస్తున్నా
- గెలిచిన రోజు నుండి నియోజకవర్గ అభివృద్ధికై పని చేస్తున్నా
- అభివృద్ధిలో నియోజకవర్గాన్ని రాష్ట్రానికి మోడల్ చేసి చూపిస్తా
- తప్పు చేసే వ్యక్తులే ప్రభుత్వాన్ని చూసి భయపడతారన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** తప్పుడు పనులు చేసి, ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని జేబులు నింపుకున్న వ్యక్తులు మాత్రమే ప్రభుత్వాన్ని చూసి భయపడుతున్నారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో తాను ఓడిపోయి నప్పటికీ, ప్రజల్లోనే ఉంటూ, ప్రజల కోసం పని చేశానని గుర్తు చేశారు. తద్వారానే 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో నరసరావుపేట ప్రజానీకం తనను గెలిపించారని పేర్కొన్నారు. 20 ఏళ్ళ తర్వాత తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి అసెంబ్లీలో అడుగు పెట్టే అవకాశం కల్పించారని ప్రజల అభిమానాన్ని గౌరవిస్తూ గెలిచిన రోజు నుండి నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే వివరించారు. జగన్ రెడ్డి పాలనలో గాలికి వదిలేసిన అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టిస్తున్నానని మున్సిపల్ సిబ్బందిని, అధికారుల్ని వెంట పెట్టుకుని క్లీన్ నరసరావుపేట కోసం తపిస్తున్నానని వెల్లడించారు. నియోజకవర్గం వ్యాప్తంగా మురుగు కాల్వలు శుభ్రం చేసి, తాగునీరు, శానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. పట్టణంలో 80 శాతానికి పైగా కాలువల్ని క్లీన్ చేసి మురుగు లేని విధంగా తయారు చేశానని గెలిచిన రోజు నుండి నియోజకవర్గంలో అక్రమ వ్యాపారాలు, దందాలు, గుట్కా, మట్కా, కల్తీ మద్యం, పేకాట, కోడిపందాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నానని తెలియజేసారు. గతంలో కొందరు పోలీసుల హక్కుల్ని హరిస్తే.. నేడు పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి పని చేయిస్తున్నానని ఎక్కడ ఎవరు తప్పు చేసినా క్షమించేది లేదంటూ ముందుకు సాగుతున్నానని చదలవాడ చెప్పారు. నరసరావుపేటలో ప్రశాంతమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నందునే వైసీపీ నేతలకు కడుపు మండిపోతోందని చట్టం తన పని తాను చేసుకోవాలని పోలీసులకు సూచించినందునే వైసీపీ నేతలు అక్కసుతో ఏదేదో వాగుతున్నారని మండిపడ్డారు. నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధిలో అరవింద బాబు మార్క్ చూపాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. నరసరావుపేటలో 56 వరకు అనధికారిక లే అవుట్లు గుర్తించామని అదే సమయంలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు ఉప్పలపాడులో 260 ఎకరాల్లో వెంచర్ వేస్తే అందులో 46 ఎకరాలు ప్రభుత్వ భూముల్ని కలిపేశారని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూముల్ని స్వాధీనం చేసుకోవాలని అధికారుల్ని సూచించానని కాలనీల పేరుతో కూడా ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి అమ్ముకున్నారని ఆయన విమర్శించారు. అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తప్పు చేసిన వ్యక్తులు తన పార్టీ నాయకుడైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అభివృద్ధికి అండగా నిలుస్తే ఎవరినైనా కలుపుకుని వెళ్తానని, అభివృద్ధికి అడ్డంకిగా మారిన వారిపై తప్పకుండా చర్యలు తప్పవని ఎమ్మెల్యే డా??చదలవాడ హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రతిపాటి, తోటా

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలోని పండరిపురం ఐదో లైనులో ఏర్పాటుచేసిన గణేష్ ని విగ్రహానికి మంగళవారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన పార్టీ ఇన్చార్జి తోట రాజా రమేష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారి రూరల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలి ఈ వరద ముప్పు ప్రాంతాల్లో ప్రజలు కూడా సంతోషంగా ఉండాలని కోరుకున్న మనీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారు అన్నారు. వినాయక చవితి విగ్రహాలు చిలకలూరిపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఏర్పాటు చేయడం పట్ల ప్రతిపాటి ప్రజలకు భక్తులకు అభినందనలు తెలిపారు. తోటరాజ రమేష్ మాట్లాడుతూ విగ్రహాలు నిమజ్జానికి తోడుకొని వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని కోరారు. అంటే శ్రద్ధలతో నియోజకవర్గంలో, మరి ముఖ్యంగా పట్టణంలో అత్యధిక స్థాయిలో విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు వారందరికీ పేరుపేరునా హృదయపూర్వకంగా జనసేన పార్టీ తరపున అభినందనలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ సైకోలను ఏపీ నుంచి తరిమికొట్టాలి : మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ సైకోలను ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని, ఓటమిని జీర్ణించుకోలేని జగన్ అండ్ కో చివరకు లక్షలాది మందికి జీవనాధారమైన ప్రకాశం బ్యారేజీనే కూల్చేయాలనే కుట్రకు తెరతీశారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చెందిన ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీకొని కూల్చే కుట్ర చేశారు. అదృష్టవశాత్తు బ్యారేజీ గేట్లకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఒకవేళ జరిగి ఉంటే పెనుప్రమాదం సంభవించిఉండేదన్నారు. ఇంతటి విధ్వంసానికి కారుకులైన వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు. విధ్వంసం సృష్టించడానికి బోట్లను వదిలిపెట్టారని, ప్రకాశం బ్యారేజీ పిల్లర్లను ఢీ కొట్టి ప్రమాదం జరిగితే కొన్ని వేల మంది ప్రాణాలు పోయేవని అన్నారు. వైసీపీ నేతలు నందిగామ సురేష్, తలసీల రఘురాం అనుచరులకు చెందిన పడవలతోనే ఈ కుట్రకు పాల్పడ్డారనే విషయం స్పష్టమౌతుందని... ఇదే నందిగామ సురేష్ గతంలో రాజధాని అమరావతి ప్రాంతంలో అరటితోటలు తగలబెట్టాడు... అలాంటి వాడిని జగన్ చేరదీసి ఎంపీ టిక్కెట్ ఇచ్చాడు. టీడీపీ కేంద్ర కార్యాలయం దాడి ఘటనలో అరెస్టు అయిన నందిగామ సురేష్‌ను పరామర్శిం చేందుకు జగన్ బుధవారం గుంటూరు జిల్లా సబ్ జైలుకు రావడం చూస్తుంటే ఉన్మాదులను ఎంతగా ప్రోత్సహిస్తున్నాడో అర్థమౌతుందన్నారు. ఇలాంటి వారిని సమాజం నుంచి వెలేయాలని, వరద బాధితులను గాలికొదిలేసి గజదొంగల కోసం జైలు యాత్రలు చేయడం సిగ్గుచేటున్నారు. గత పది రోజుల నుంచి విజయవాడ నగరం వరదలతో అతలాకుతలం అవుతుంటే బాధితుల్ని పరామర్శించి వారికి భరోసా కల్పించేందుకు ముందుకు రాలేని జగన్... తాను పెంచిపోషించిన ఉన్మాదులు జైల్లో ఉంటే పరామర్శించేందుకు రావడం దుర్మార్గమన్నారు. "ప్రజల ప్రాణాలంటే ఏమాత్రం లెక్క చేయని జగన్ నిర్వాకం మూలంగా నాడు అన్నమయ్య డ్యాం కొట్టుకపోయింది. ఆ వరదలో 33 మంది నిలువునా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు పది పల్లెలు మునిగిపోయాయి. వేలాదిమంది ప్రజలు తమ ఇళ్లతోపాటు సర్వస్వం కోల్పోయారు. వేలాది ఎకరాల పొలాలు ఇసుక మేటలు వేసి పంటలు కోల్పోయారు. పశువులు, గొర్రెలు వరదల్లో కొట్టుకపోయి జగన్‌రెడ్డి సొంత జిల్లా ప్రజలు దిక్కులేనివారయ్యారు. నదిలో ఉన్న వైసీపీ ఇసుక మాఫియా యంత్రాల్ని, లారీల్ని కాపాడుకో వడానికి గేట్లు ఎత్తలేదు. జగన్‌రెడ్డికి పది గ్రామాల ప్రజలు, పశుపక్షాదుల ప్రాణాలకన్నా తన ఇసుక మాఫియానే ఎక్కువైంది. దీంతో 33 మంది గ్రామస్థుల ప్రాణాలు, వందలాది పశువులు, గొర్రెలు, ఇళ్ళల్లోని సర్వస్వం వరదపాలైంది. 100 ఏళ్లలో ఎప్పుడూ చూడని వరద నేడు విజయవాడను ముంచేసింది. ఈ సమయంలో బాధితులకు అండగా నిలవాల్సిన జగన్... క్షేత్రస్థాయిలో బాధితులకు సహాయం చేయకపోగా, బెంగుళూరులో కూర్చుని కాంగ్రెస్ నాయకులతో విందులు చేసుకుంటూ, నిద్రాహారాలు మాని పనిచేస్తున్న చంద్రబాబుపై బురదజల్లుతూ అబద్ధాలు చెబుతున్నారు. ఐదేళ్ల తన పాలనా దుర్మార్గాల్ని కప్పిపెట్టుకోవడానికి చంద్రబాబుపై పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మోసగించే పనులు చేస్తున్నారు. అవినీతి, అబద్ధాలు, నేరాలు, కుట్రలు, విద్వేష రాజకీయులు ఎల్లకాలం సాగవని, ప్రజలు ఎక్కువ కాలం మోసపోరని చరిత్ర పాఠాలు జగన్ నేర్చుకుని తన తీరు మార్చుకోవాలి. లేకుంటే రాష్ట్ర ప్రగతి రథచక్రాల కింద పడి నలిగిపోక తప్పదు." అని మన్నవ మోహనకృష్ణ హెచ్చరించారు.



## కారంపూడిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



**కారంపూడి, మేజర్ న్యూస్ :** కారంపూడి మండలం కారంపూడి పట్టణంలోని కోట బురుజు పక్కన ఉన్న వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. దీంతో మండల యువజన విభాగ అధ్యక్షుడు చిలుకూరు చంద్రశేఖర్‌రెడ్డి ఈ సంఘటను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సంఘటనలు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని పోలీస్ అధికారులు గుర్తించి, వారి పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అమరావతిలో హ్యాపీ నెస్ట్..

**- ఇక ప్రాజెక్టుకు వడివడిగా అడుగులు**



**అమరావతి, మేజర్ న్యూస్ :** రాజధాని పరిధిలో నివాస సముదాయాల ప్రాజెక్టు హ్యాపీనెస్ట్‌కు సవరించిన అంచనాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.930 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు పనుల్ని ప్రారంభించేందుకు సీఆర్డీయే సిద్ధమైంది. సీఆర్డీయే అథారిటీ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే అదనపు వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో హ్యాపీనెస్ట్ పనులు చేపట్టకపోవడంతో రూ.216 కోట్లకుపైగా ప్రాజెక్టు వ్యయం పెరిగింది. ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు వీలుగా టెండర్లను సీఆర్డీయే జ్యూడీషియల్ ప్రివ్యూకి పంపించింది. ఈ మేరకు ప్రాజెక్టు నిర్మాణం కోసం త్వరలో సీఆర్డీయే టెండర్లు పిలవనుంది. 12 టవర్లుగా జీ ప్లస్ 18 ప్రాతిపదికన నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం 1200 ఫ్లాట్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టుపై పడే రూ.216.61 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి ఇచ్చేందుకు గతంలో సీఎం అధ్యక్షతన జరిగిన సీఆర్డీయే అథారిటీ సమావేశంలో ఆమోదం తెలియజేసింది.

## గణేష్ విగ్రహమేటికి అభినందనలు : జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాలివాహన నగర్ నందు గత తొమ్మిది సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నటువంటి గణేష్ విగ్రహ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, తోలేటి గంగాధర్ శాస్త్రి విగ్రహ ప్రధాన అర్చకులుగా నిర్వహించారు. కమిటీకి అభినందన తెలిపిన ఆయన అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని విరువరు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాళింగ శ్రీనివాసరావు భక్తుల వెంకట్రావు కాలింగ కోటేశ్వరరావు టిడిపి యూనిట్ ఇన్చార్జి రియల్ ఎస్టేట్ జానీ తుమ్మ వెంకట కోటమ్మ దేవన బోయిన వెంకటేశ్వర్లు సింగంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని , విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దయామయుడు మహమ్మద్ ప్రవక్త : జఫ్రుల్లా



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాధన ఇన్స్టిట్యూట్ లో డైరెక్టర్ ఎస్. కే. యం. భాషా ఆధ్వర్యంలో మీలాదుల్ నబి మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫ్రుల్లా హాజరై మాట్లాడుతూ మానవులంతా ఒకటేనని ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ భావం, శాంతి భావన కలిగి ఉండాలని ప్రవక్త మహమ్మద్ బోధించారని అన్నారు. హింసకు వ్యతిరేకంగా, శాంతిని బోధిస్తూ ప్రవక్త రాళ్ల దెబ్బలు భరించారని చెప్పారు. స్త్రీలను గౌరవించాలని స్త్రీల హక్కుల కోసం అందరూ పాటుపడాలని ప్రవక్త బోధించారని చెబుతూ వ్యభిచారం, మద్యపానం తదితర దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. పేద ధనిక వ్యత్యాసాలు కుల,మత వ్యత్యాసాలు వీడి మానవులు సోదరుల వలే కలిసిమెలగాలన్న ప్రవక్త బోధ సర్వమానవాళికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో కవి కరిముల్లా, సాంఘిక ఉపాధ్యాయులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని కారంపూడి ముదిరాజుల కాలనీ వాసులు



**కారంపూడి, సూర్య మేజర్ న్యూస్ :** కారంపూడి ఈ గ్రామానికి దేశం లోనే విశేషమైన పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. పల్నాడు అనగానే ముందుగా గుర్తు వచ్చే గ్రామం కారంపూడి. క్రీ.శ 12వ శతబ్దంలో ప్రసిద్ధి చెందిన పల్నాడు యుద్ధం జరిగిన ప్రదేశంగా తెలుగు చరిత్రలో ఇది ఒక ముఖ్యమైనా స్థానాన్ని ఆక్రమించింది. పల్నాడు యుద్ధం ఆంధ్ర కురుక్షేత్రం గా చరిత్రలో నిలిచిపోయింది. అంతటి ఘన ఖ్యాతి కలిగిన కారంపూడి నేడు అభివృద్ధికి నోచుకోని కుగ్రామంగా కనిపిస్తుంది. దాచేపల్లి రోడ్డు లోని ముదిరాజుల కాలనిలో నేటికీ వారికీ కనీస మౌలిక సదుపాయాలు (రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ )ఎన్ని ప్రభుత్వాలు మారిన వారికీ వాటిని కలిపించలేదు. ఎదురు చూపులే తప్ప తమవైపు, చూసే రాజకీయ నాయకులు కానీ, ప్రభుత్వాధి కారులు కానీ లేరు. రోడ్డు లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడిక్కడ నిలిచి, విషజ్వారులు వ్యాపిస్తున్నాయి అంటూ కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ కూటమి ప్రభుత్వం అయినా చొరవ తీసుకొని తమ జీవితాభివృద్ధికి కృషి చేయాలనీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## నాదెండ్ల మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** నాదెండ్ల మండలంలో మంగళ వారం విస్తృతంగా పర్యటిం చిన పల్నాడు జిల్లా కలెక్టర్. తొలుత నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. ఆరోగ్య కేంద్రానికి రోజూ ఎంత మంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారు. వారికి అందిస్తున్న సేవల గురుంచి ఆరోగ్య కేంద్ర సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. అదేవిధముగా ఆపరేషన థియేటర్ మరియు నిర్వహిస్తున్న రిజిష్టర్లు ను పరిశీలి0చారు. అనంతరం నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యటించి మధ్యాహ్న భోజన పథకాన్ని ఉప విద్యా శాఖాధికారి వేణుగోపాల్ తో కలసి పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం భోజనము అందిస్తున్నారా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి పలు వివరాలు పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మంచి నీరు, పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి.యం హెచ్. ఓ., డిప్యూటీ ఈ.వో., మండల రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం బొల్లాపల్లి మండల వాసుల వితరణ



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం మానవతా దృక్పథంతో, తమ వంతు సహాయం చేయాలని భావించి మండలంలోని బొల్లాపల్లి గ్రామ ప్రజలు కమిటిగా ఏర్పాటు అయి, బొల్లాపల్లి మాలపాడు, గంగులపాలేం గ్రామాలలో విస్తారంగా పర్యటించి, 45 క్వింటాళ్ల బియ్యం, 50 కిలోల కందిపప్పు, 50 కిలోల నూనెతో పాటు ఆర్థిక సాయంగా 40వేల రూపాయల నగదును విరాళంగా సేకరించటం జరిగింది. వీటన్నిటిని వెహికల్ సాయంతో విజయవాడ వరద భాధితులకి అందజేయడానికి మంగళవారం నాడు మండల తహశీల్దార్ ఎవి సుధాకర్ చేతులమీదుగా పచ్చ జెండా ఊపి , బయలుదేరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గ్రామస్తులను ఉద్దేశించిమాట్లాడుతూ గ్రామం అభివృద్ధిలో వెనుకబడిన, మంచి మనస్సులో మాత్రం ఒక అడుగు ముందున్నదని, దానికి భారీగా విరాళాలు రావటమే నిదర్శనం అని కొనియాడారు. మునుముందు రోజులలో కూడా మంచి కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్థిక సాయం అందజేసిన గ్రామ ప్రజలకు, సచివాలయం, హాస్పటల్, అసిస్ట్ సిబ్బందికి, మోడల్ స్కూల్, కస్తూర్బా, జడ్ పి పాఠశాల, యం పి పి పాఠశాల ఉపాధ్యాయులకు, కార్యక్రమానికి సహకరించిన తహశీల్దార్, వీఆర్వో, యంపిడివో, పోలీస్ శాఖ వారికి గ్రామ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ముంపు ప్రాంతాల్లో చుక్కనీరు కూడా నిలవకుండా చర్యలు తీసుకున్న సీఎం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** బుడమేరు ఉధృతికి విజయవాడ నగరంలో ముంపుబారిన పడిన ప్రాంతాల్లో ఎక్కడ చుక్కనీరు కూడా నిలవకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. మంగళవారం విజయవాడలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొన సాగుతున్నాయన్నారు. ఇదే సమయంలో సాధారణ ప్రజల నుంచి వ్యాపారవేత్తల వరకు సర్వం కోల్పోయిన వారిని ఎలా ఆదుకోవాలని ప్రభుత్వం నిశితంగా అధ్యయనం చేస్తోందన్నారు. 45వ డివిజన్ పరిధిలో సహాయక చర్యలు, పారిశుద్ధ్య పనులను మంగళవారం కూడా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. 45వ డివిజన్‌లో వరద బాధితుల సహాయ కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులైన ప్రత్తిపాటి మంత్రి అచ్చెన్నాయుడు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి సితార కూడలి, కబేళా సెంటర్, చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ వద్ద ఔట్‌ఫాల్ డ్రెయిన్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఆయన బుడమేరు గండ్లు పూడ్చడంతో వరద ప్రవాహం తగ్గిందని, వరద ముంపునకు గురైన పలు ప్రాంతాలు తేరుకుంటున్నా యన్నారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు, అనారోగ్యాలు వంటివి ప్రబలకుండా చుక్కనీరు కూడా నిల్వకుండా చర్యలు చేపట్టామన్నారు. పలు కాలనీల్లో ఇళ్లల్లోని వరద, బురద, ఇసుక మేటలు, వ్యర్థాలను త్వరితగతిన తొలగించేలా అగ్నిమాపక శాఖ, పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కాల్వల్లో వ్యర్థాలను ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు దగ్గరుండి శుభ్రం చేయిస్తున్నారు. జోజినగర్‌లో స్వయంగా ప్రత్తిపాటి రంగంలోకి దిగి వ్యర్థాలను తొలగించారు. కాల్వల్లోని వ్యర్థాలను తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా పారిశు ధ్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. బ్లీచింగ్, సున్నం చల్లించడంతో పాటు దోమల నివారణకు రసాయన మందులు పిచికారీ చేయిస్తున్నారు.

## సీనియర్ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నంబూరు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలం కి చెందిన సీనియర్ నాయకులు సాయి రెడ్డి , పెదకూరపాడు మండలం సీనియర్ నాయకులు దేగల శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో గుంటూరులోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పరామర్శించారు . ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నెల్లూరు చంద్రబాబు, గుత్తికొండ అంజిరెడ్డి, బెల్లంకొండ మీరయ్య తదితర నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వేద ఆశీర్వచనాలు అందజేసిన బ్రాహ్మణులు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి ఆంజనేయులు, టిడిపి నాయకులు పి.వి.సురేష్‌బాబుల జన్మ దినోత్సవముల సందర్భంగా నియోజకవర్గ బ్రాహ్మణ పెద్దలు వారికి వేద ఆశీస్సులు అందజేసి అభినందనలు తెలియజేసారు. గాలి రమణ, పి.వి.సురేష్ బాబు ద్వారా శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు లను కలిసి బ్రాహ్మణ భవన్, పి.వి భవన్ అపరకర్మల సత్రం నిర్మాణం గురించి చర్చించటం జరిగింది. వారు సహృదయం తో పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ పెద్దల అభ్యర్థన మేరకు ఒకసారి నిర్మాణం లో ఉన్న బ్రాహ్మణ భవన్ కూడా సందర్శించేందుకు అంగీకరించారు. శాసనసభ్యులు జీవి ఆంజనేయుల మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జున రావు లకు నియోజకవర్గ బ్రాహ్మణ పెద్దలు ధన్యవాదములు తెలియజేసారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు మంత్రిరాజు సత్యనారాయణ, గాలి శ్రీనివాసరావు, యడవల్లి శ్రీనివాస శర్మ దంపతులు, భువనగిరి సుబ్రహ్మణ్యం, పోలూరి సుబ్బారావు, గోగులపాటి మాధవరావు, భాగవతుల రవికుమార్, చింతలచెరువు రఘు, ధూళిపాళ్ళ నాగేశ్వర రావు, దేవలపల్లి చంద్రశేఖర శర్మ, ముటుకుల శివకుమార్, అందుగులపాటి శివ పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆలోచనలు విరమించు కోవాలి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆలోచనలు విరమించుకోవాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు వినుకొండ పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్లో ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మారుతి ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని ఆనాడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని విభజన హామీలు అమలు చేస్తామని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నమ్మించి తీరని ద్రోహం చేశారని, ప్రత్యేక హోదా ఇవ్వకపోగా గత పది సంవత్సరాలుగా రాష్ట్రానికి చట్ట ప్రకారం ఇవ్వవలసిన నిధులను అమలు చేయవలసిన విభజన హామీలను అమలు చేయ లేదని తన సొంత రాష్ట్రమైన గుజరాత్ కు బిజెపి పాలిత రాష్ట్రాలకు నిధులను మళ్లించుకుంటూ ఆంధ్ర రాష్ట్రానికి సవతి తల్లి ప్రేమ చూపిస్తు అన్యాయం చేస్తున్నారని ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి రాష్ట్రానికి రావాల్సిన నిధులను ప్రత్యేక హోదాను సాధించి విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. నిన్నటి వరకు రాష్ట్రంలో ఉన్న వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా చేస్తున్న ఉద్యమాలకు మద్దతు తెలియజేస్తున్న నేటి అధికార టిడిపి జనసేన పార్టీలు కూటమిలో ఉన్న బిజెపి పై ఒత్తిడి తెచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణ విధానాలను చురుకుగా అమలు చేస్తూ ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను భీమారంగాన్ని బ్యాంకులను రైల్వే లను గనులను రవాణా రంగాన్ని హైవే రోడ్లను కారు చౌకగా అదాని అంబానీ లాంటి కోటీశ్వరులకు బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పు చున్నారని దీనిని రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా పోరాటాలు చేసి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ఈ నేపధ్యంలో విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీలోని కార్మికు సంఘాలు కార్మికులు రాష్ట్రంలో ఉన్న కార్మిక సంఘాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేయుటకు 2 సంవత్సరాలు గా పోరాడుతున్నారని వారికి సంఘీభావంగా విశాఖ ఉక్కును కాపాడుకొనుటకు రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. హనుమంతరెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు,సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సిపిఐ నాయకులు పటాన్ లాల్ ఖాన్, ఎ. పవన్ కుమార్, షేక్. కిషోర్, షేక్ మస్తాన్ సోడాల సాంబయ్య కే. మల్లికార్జునరావు ధూపాటి మార్కు తదితరులు పాల్గొన్నారు.

# తలనొప్పిగా అక్రమ మద్యం దుకాణం

రెంటచింతల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలోని తహశీల్దార్ కార్యాలయం సమీపాన ఉన్న జామియా మర్కస్ మస్జిద్ ప్రక్కనగల అక్రమ బెల్ట్ షాప్ కాలనీ వాసులకు పెద్ద తలనొప్పిగా మారింది. టీ దుకాణం వలే తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ఈ షాపు అనధికారికంగా నిర్వహిస్తూ కాలనీ వాసులకు తంటాలు తెస్తుంది అధికారులకు విశ్వసనీయ సమాచారం ఉన్నప్పటికీ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వారిని ఏమి చేయలేని స్థితిలో ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

రైస్ అమ్మకం పేరిట దుకాణంలో మద్యం అమ్మకం పేరుకేమో బియ్యం వ్యాపారం లోపల చూస్తే అక్రమ మద్యం అమ్మకం బియ్యం అమ్మకం పేరిట




దుకాణం లీజుకు తీసుకుని లోపల చాప కింద నీరు లాగా నిత్యం మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలు, కాలనీ వాసులు చర్చించుకుంటున్నారు.

- రైస్ అమ్మకం పేరిట దుకాణంలో మద్యం అమ్మకం
- పట్టించుకోని అధికారులు

**పట్టించుకోని అధికారులు**

బెల్ట్ షాపు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది. అనధికార బెల్టుషాపు నిర్వాహకులపై అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

## నర్సరీలను సందర్శించిన సైంటిస్టులు



ఈపూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కొండాయ పాలెం గ్రామంలోని నర్సరీలను మంగళవారం లాంగ్ ఫ్రామ్ వ్యవసాయ సైంటిస్టులు సందర్శించారని మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు ఆర్ రామారావు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం నేను నర్సరీ చూసినప్పుడు చిన్న చిన్న ప్రాబ్లమ్స్ ఉన్నాయని సైంటిస్టులు దృష్టికి తీసుకువెళ్లగా దానికి స్పందించి వారు ఈరోజు ఫీల్డ్ కి రావడం జరిగినది. వారు ఫీల్డ్ కి వచ్చి తొలత నర్సరీలను పరిశీలించి మొన్న కురిసిన వర్షాలకు మొక్కలపై కాండం గుళ్ళు తెగులు రాకుండా నివారించడం కొరకు వాడవలసిన మందుల గురించి రైతులకు వివరించారు. నాటు వేసిన సమయంలో ఇలాంటి ప్రాబ్లమ్స్ లేకుండా ఉండడానికి నర్సరీ టైం లోనే ఇలాంటి చర్యలు తీసుకోవడం మంచిదని వారు సలహాలు ఇచ్చారు.సరైన టైంలో సూచనలు సలహాలు పాటిస్తే రైతులు ఎటువంటి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఎం శివకుమారి,సీనియర్ సైంటిస్ట్ ఎం వెంకటేశ్వర్లు,లాం ఫ్రామ్ సైంటిస్టులు ఎం సాంబశివరావు,పి అమర జ్యోతి, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంచముఖ గణేష్ మహోత్సవాలలో జీవి, మక్కెన



వినుకొండ, మేజర్ న్యూస్ : వినాయక చతుర్థశి మహోత్సవాలు సందర్భంగా పట్టణంలోని హనుమాన్ నగర్ 2వలైన్ లోని పంచముఖ విఘ్నేశ్వరుని పూజ మహోత్సవం నాలుగవ రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి విగ్రహ దాతలుగా కంపసాటి రమణయ్య వారి భార్య ఎల్లమ్మ లు పంచముఖ విఘ్నేశ్వరుని విగ్రహాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రమణ, పిన్నేబోయిన రామయ్య, ఆలా శ్రీను, అప్పరాజు శ్రీరామ్, ఒంగోలు ఆదిత్య, ఒంగోలు మణి, ఆలా శ్యామల, ఆలా మణి, కె. భాను, వి. అంజి సాయి నాయక్, షేక్ మొహమ్మద్ భాష, షేక్ నాగూర్, షేక్ అంజాద్, షేక్ అప్పు, డి.మణి, భార్గవ్, యశ్వంత్, కె. భాస్కర్, కె.హని, భాను, వంట షేక్ సైదా,వి. పునీత్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాల సేకరణ



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల పరిధిలోని 75 తాళ్లూరు పరస గ్రామాలలో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో వరద ముంపునకు గురై సర్వం కోల్పోయిన వరద బాధితులకు సహాయార్థం విరాళాలు వసూలు చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్, ప్రతి వ్యాపారస్తులు,టీ కొట్లను, ప్రజలనుంచి విరాళాలు సేకరించినట్లు పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావంతో ముందుకు వచ్చి విడివిడిగా వివరాలు ముంపునకు గురైన ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు స్పందించిన ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# మాచర్ల విద్యార్థి మిరియాల జాషువాకి మంగళగిరి ఎయిమ్స్‌లో డాక్టర్ సీటు..



మాచర్ల, మేజర్ న్యూస్ : మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడి కాలనీకి చెందిన ఆ విద్యార్థి ఆశయం డాక్టర్ కావాలని..అదీ ఆలిండియా మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కాలేజీలో డాక్టర్ చదవాలనే కోరిక నెరవేరింది. తండ్రి శిక్షణ, తల్లి దీవెన, అన్న సహకారం వెరసి తాను కోరుకున్న మంగళగిరి ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో డాక్టర్ చదివేందుకు దోహదం చేశాయి. విశేషమైన విద్యావిషయక సాధనలో అక్కుర్ర్ విద్యా సంస్థల మాజీ ప్రిన్సిపల్ ఎంబీయస్ కోటేశ్వరరావు కుమారుడు మిరియాల జాషువా మంగళగిరి ఎయిమ్స్ ఎంబీబీఎస్ ప్రోగ్రామ్‌లో ప్రతిష్టాత్మకమైన సీటు పొందారు. 21,769 ఆల్ ఇండియా ర్యాంక్ సంపాదించి, నీట్‌లో 720 మార్కులకు 656 మార్కులు సాధించడం ద్వారా జాషువా యొక్క కృషి ఫలించింది. జాషువా విద్యా నైపుణ్యం అతని పాఠశాల విద్య ప్రారంభంలోనే మొదలయ్యింది. మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివి పదవి తరగతిలో 600 మార్కులకు 599 మార్కులు సాధించి 10వ తరగతిని పూర్తి చేశాడు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో 1000 మార్కులకు 975 మార్కులు సాధించి తన విద్యా నైపుణ్యాన్ని మరింత నిరూపించుకున్నాడు. మంగళగిరి ఎయిమ్స్ కఠినమైన ఎంపిక ప్రక్రియకు ప్రసిద్ధి చెందింది.అయినా జాషువా సాధించిన విజయం అతని పట్టుదలకు, డాక్టర్ కావాలనే అతని కల పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. అతని కుటుంబం, ముఖ్యంగా జాషువా తండ్రి ఎంబిఎస్ కోటేశ్వరరావు జాషువా విజయాల పట్ల ఎనలేని గర్వం వ్యక్తం చేశారు. "నేను డాక్టర్‌గా సమాజానికి దోహదపడాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నాను. మంగళగిరి ఎయిమ్స్‌లో ప్రవేశం పొందడం ఒక కల అని అది ఇప్పుడు నెరవేరిందని జాషువా సంతోషం వ్యక్తం చేశారు. జాషువా ఇప్పుడు భారతదేశంలోని అత్యుత్తమ వైద్య సంస్థలో తన వైద్య విద్య ప్రయాణాన్ని ప్రారంభించాడు. జాషువా యొక్క విజయం చాలా మంది ఔత్సాహిక విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తుంది. సంకల్పదృష్టి, చాలా సవాలుగా ఉన్న లక్ష్యాలను కూడా సాధించవచ్చని నిరూపించింది. అవసరమైన వారికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో శస్త్రచికిత్సలో నైపుణ్యం సాధించాలని కాంక్షతో జాషువా ఇప్పుడు మంగళగిరి ఎయిమ్స్ లో తన వైద్య వృత్తిని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాడు. అక్కడ అతను భవిష్యత్తులో ఆరోగ్య సంరక్షణ నాయకుడిగా మారడానికి శిక్షణ ప్రారంభించాడు. తండ్రి మిరియాల బాలసుందర కోటేశ్వరరావు అడుగుజాడల్లో నడిచి మంచి క్రమశిక్షణ, నడవడికలో విద్యాభ్యాసం చేసి ఈనాడు తన చిరకాల కోరిక అయిన మంగళగిరి ఎయిమ్స్‌లో డాక్టర్ సీటు సాధించడంతో జాషువా ప్రముఖుల అభినందనలు పొందుతు న్నాడు. జాషువా తండ్రి ఎంబిఎస్ కోటేశ్వరరావు దగ్గర విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు నేడు పలు విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డారు.

## పెదకంచెర్లలో పౌష్టికాహార మాసోత్సవాలు




వినుకొండ మేజర్ న్యూస్ : ప్రాజెక్టు పరిధిలోని పెదకంచెర్ల గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు పోషకాహార మాసోత్సవాలు ఘనంగా జరిపారు. కార్యక్రమానికి సూపర్వైజర్ కే.శ్రీలత అధ్యక్షత వహించారు ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు మునగాకుతో రక్తహీనతను నివారించవచ్చని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు ఎదిగే పిల్లలకు ప్రభుత్వము పౌష్టికాహారాన్ని అందజేస్తుందని మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని దీనివల్ల పిల్లలు మహిళలు రక్తహీనత లోప పోషణను నివారించవచ్చు తల్లిదండ్రులు చిన్నపిల్లల ఆరోగ్య పట్ల ప్రత్యేక దృష్టి కనపరచాలని తెలిపారు పుట్టిన పిల్లలలో డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యము అని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి శివకుమారి బికాసింబి జివిల్ తార నాగిని మరియు అంగన్వాడీ టీచర్లు జి కృష్ణకుమారి జె అరుణకుమారి, కె నాగమల్లేశ్వరి, ఏ ఝాన్సీ రాణి తదితరులు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఐసిడిఎస్‌లో పౌష్టికాహార మాసోత్సవం



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడుగురాళ్ల కార్యాలయంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సావం కార్యక్రమం జరిగింది. పౌష్టికాహార మాసోత్సావం కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండ ప్రభుత్వ ఆయుష్ శాఖకు సంబంధించిన. డాక్టర్ మేఘమాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలకు పౌష్టికాహారానికి సంబంధించి మరియు రక్తహీనతకు సంబంధించి డాక్టర్ మేఘమాల వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ఉచితం గా మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో. ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడుగురాళ్ల ఇంచార్జి సి.డి.పి ఒ రుక్సానా సుల్తానా బేగం (ఎఫ్ ఏ సి ), సూపర్వైజర్లు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సూపర్వైజర్లు టీ. ప్రసన్నకుమారి, ఎస్ నాగమణి, కుమారి లక్ష్మమ్మ, కే. కోటేశ్వరి, పోట్ల అంజలి, బి అన్నపూర్ణ యోగా టీచర్ కోటేశ్వరమ్మ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రజాకవిగా దర్శి శేషారావు



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ స్థాయిలో శ్రీ శ్రీ కళా వేదిక తెలుగు సాహిత్యంలో కృషి చేస్తుంది. ఇటీవల ఆ సంస్థ ఆధ్వర్యంలో తెలుగుజాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్ అనే అంశంపై కవితా పోటీలు నిర్వహించింది. వాటిలో పెదకూరపాడు గ్రామానికి చెందిన ప్రజా కవి, రచయిత దర్శి శేషారావు టాప్ టెన్‌లో ఉత్తమ ప్రజా కవిగా విజేత వరుసలో నిలిచారు. ఆ సంస్థ విజేతగా నిలిచినందుకు ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఇప్పటికే అతను పలుమార్లు అవార్డులు అందుకున్నారు. సత్కారాలు పొందారు. ప్రజాకవి దర్శి శేషారావును కళాభిమానులు, కళాకోవిదులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు అభినందించారు.

## ఘనంగా లీలావతి జన్మదిన వేడుకలు



ఈపూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఈపూరు ఎస్సీ హాస్టల్ నందు స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి జన్మదిన వేడుకలు మండల టిడిపి నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి విద్యార్థులు, మండల టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, అయినాల కోటేశ్వరరావు, గోనుగుంట్ల శ్రీనివాసరావు, మరియు మండల టిడిపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు మృతి..

పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ : పిడుగురాళ్ళ మండలం కరాలపాడు గ్రామం లో అప్పుల బాధ తట్టుకోలేక మహ్మద్ సైదా ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకొని ఉండగా మృతుని కుమారుడు స్కూల్ నుంచి వచ్చే సరికి ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు. మృతుడు కౌలుకు పొలం వేసి అప్పులు అయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. కేసు నమోదు చేసి విచారణ. చేస్తున్నట్లు పట్టణ పోలీస్ లు తెలియజేశారు.

## తాడికొండ కంతేరు రహదారి పునరుద్ధరణ



**తాడికొండ, మేజర్ న్యూస్ :** కంతేరు నుండి తాడికొండ వెళ్లే రహదారి అధిక వర్షాల వలన కోతకు గురై గత కొన్ని రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రోజున తెనాలి శ్రావణ్ కుమార్, వాసిరెడ్డి జయరామయ్య సహకారంతో రోడ్లు భవనాలు శాఖ వారి అనుమతితో స్వచ్ఛందంగా రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా రైతులు, ప్రయాణికులు మాట్లాడుతూ మంచి కార్యక్రమం నిర్వహించి ప్రజలకు మేలు చేస్తున్నారని కొనియాడారు. బండ్ల కోటేశ్వరరావు, వాసిరెడ్డి చినజయరామయ్య, బుల్ల విజయరావు, శిఖా శంకర్రావు, బ్రహ్మ నాయుడు, పాల్ బాబు, తోకల భూషణం, మృత్యుంజయుడు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైన్ ట్రీ పార్క్ దాతల సహకారంతో వరద బాధితులకు దుస్తులు పంపిణీ



**పెదకాకాని మేజర్ న్యూస్:** గత వారం రోజులు అల్పపీణ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా నిరాశ్రయులైన వారికి నంబూరు రెయిన్ ట్రీ పార్క్ దాతల సహాయ, సహకారంతో మంగళవారం తహసిల్దార్ కృష్ణకాంత్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. దర్గా ప్రాంతం,వడ్డెర కాలనీ,, నంబూరు యానాది కాలనీలలోని నిరాశ్రయులైన వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్ హరికృష్ణ మాట్లాడుతూ పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పిలుపు మేరకు వరద బాధితుల సహాయార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ రైన్ ట్రీ పార్క్ వారి సహాయాన్ని అందుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హొలివేటి కృష్ణారెడ్డి మురళీకృష్ణ మాట్లాడుతూ అనుకోకుండా వచ్చిన విపత్తును ఎదుర్కోవటానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని దానికి తోడు స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పిలుపుతో పెదకాకాని మండలంలో ముంపుకు గురైన వరద బాధితులు ఆదుకోవడానికి రైన్ ట్రీ పార్క్ వంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో దాతలు ఎన్. హరికృష్ణ, పూర్ణచంద్రరావు, వీరయ్య చౌదరి, సుదర్శన్ రావు, వాసు, మండల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ, మల్లికార్జున్ రావు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ లో కూటమి ప్రభుత్వం భేష్... సీనియర్ నేత భగవాన్ దాస్



**గుంటూరు మేజర్ న్యూస్:** ఇటీవల అసాధారణ రీతిలో కురిసిన భారీ వర్షాల కారణంగా పోటెత్తిన బుడమేరు వరదలకు ముంపునకు గురైన విజయవాడ మహా నగరంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మేలైన సహాయక చర్యలతో ప్రజల మన్ననలు పొందింది అని బిజెపి సీనియర్ నాయకుడు ప్రముఖ హొమియో వైద్యులు డాక్టర్ కొండముది భగవాన్ దాస్ అభిప్రాయ పడ్డారు.చంద్ర బాబు ఏడు పదుల వయసులో కునుకడూ నిద్రపోడు అన్నట్లు గా ఐదు రోజులు పాటు వరదకు మునిగిన నివాసాల్లో నే ఉండిపోయిన ప్రజానికానికి భరోసా ఇస్తూ ప్రభుత్వ యంత్రాంగం తో పాటు ఐదు రోజులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఉంటూ వరదనీటిలో పర్యటిస్తూ సహాయచర్యలు పర్యవేక్షిస్తూ యువతకు స్ఫూర్తివంతమైన చర్యలతో ప్రజల మన్ననలు పొందారని ఇక అంత ఉధృత ప్రవాహంలోనూ బుడమేరు వాగుకు పడ్డ మూడు గండ్లను పూడ్చడానికి ఆహొరాత్రులు మేల్కొని మంత్రి రామానాయుడు జరిపిన కృషి ఎప్పటికీ గుర్తుండి పోతుంది అని ఇక డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు వందల గ్రామాలకు స్వంత నిధులు ఇవ్వడం గొప్ప విషయం అని కొనియాడారు.ప్రతిపక్ష వైసీపీ తనవంతు సహాయ కార్యక్రమాల్లో వెనుకబడింది అని అన్నారు.

## పోటా పోటీగా లడ్డు వేలం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామం చెరువు కట్ట వైఎస్సార్ విగ్రహం వద్ద వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం స్వామి వారి లడ్డు ప్రసాదం వేలం పోటా పోటీగా జరిగింది. గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో శాలి వాహన సంఘం నాయకులు ముట్లూరి రవికాంత్ రూ. 12,700 లకు లడ్డును వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా 500 మందికి అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. వంగా నవీన్ రెడ్డి, ముట్లూరి లింగయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ శిరీషకు రక్షణ కల్పించండి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ

**తెనాలిరూరల్,మేజర్ న్యూస్:** రోజు రోజుకి దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ పేర్కొన్నారు.కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన దళిత మహిళ బొంతు శిరీషపై సోమవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు ఐదుగురు కలసి దాడి చేయగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మరావు మాదిగ తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలును మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి వెళ్తే చూడటానికి నీకు అర్హత లేదని సిరీష భర్తను దుర్భాషలాడటం ఎంతవరకు సమంజసమని చెప్పారు.అనంతరం ఇంటి వద్దకు వెళ్లి శిరీషపై దాడి చేయడం దుర్మార్గమన్నారు.నిందితులు ఐదుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలన్నారు.కేసు నమోదు విషయంలో జాప్యం జరిగితే సహించేది లేదన్నారు.కేసు నమోదవని పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. బాధితురాలు శిరీష మాట్లాడుతూ డబ్బులు ఎంత ఖర్చైన సరే మిమ్మల్ని



చంపేస్తానని బెదిరించారని వారి వలన నాకు నా భర్తకు ప్రాణహాని ఉందని వారి నుండి పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.పరామర్శించిన వారిలో కూచిపూడి కిరణ్,ఉన్నం భరత్,ఉన్నం ఇమ్మానుయేలు,కారుమూరి చంటి,ఉన్నం గోపి,ఉన్నం సన్నీ,ఉన్నం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న సింగ్ నగర్ మరియు వామ్ బే కాలనీ లలో పర్యటించిన ముస్లిం నాయకులు



**గుంటూరు సిటీ (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ గారి అధ్యక్షతన ముస్లిం మైనార్టీ నాయకులు విజయవాడలో భారీ వర్షాలకు దెబ్బతిన్న సింగ్ నగర్ మరియు వామ్ బే కాలనీ లలో పర్యటించారు. బహార్, మహమూద్ మరికొన్ని మసీదులను సందర్శించి వాటిని నెల్లూరుకు చెందిన ఫైర్ ఇంజన్ ను సిబ్బంది సహాయంతో నీళ్లతో పూర్తిగా శుభ్రం చేసి మసీదు ఖర్చులకు కొంతమేరకు ఆర్థిక సహాయం కూడాఅందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్వజీర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మోసీన్ గారు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శులు మహమ్మద్ ఖలీల్, బాజీ మాస్టారు, మహమ్మద్ నూర్ గారు మైనార్టీ నాయకులు సయ్యద్ ఇర్షాద్ మరియు సయ్యద్ ఉమర్ వలి పాల్గొన్నారు.

## 200 చేనేత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ.





**మంగళగిరి మేజర్ న్యూస్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి పట్టణంలోని వీవర్ శాల వద్ద క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడకు చెందిన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల కుటుంబాలకు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆ సంస్థ ప్రతినిధులు, టీడీపీ నాయకులతో కలిసి చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు వి వనజ 200 కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఒకోక్క కుటుంబానికి 15 కేజీల బియ్యం వారానికి సరిపడ నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరి జీవనోపాధి కోల్పోయిన బాధితులకు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారని అన్నారు. మంత్రి ఆదేశాలతో వరద బాధితులకు మూడు పూటల ఆహారం, తాగునీరు, పాలు, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రటరీ బి సుజాత, కోశాధికారి డి శైలజ, ప్రతినిధులు సి లిలా, డి పద్మ, వై పద్మజ, ఎస్ శశి, పి గౌతమ్, మంగళగిరి పట్టణ రూరల్ అధ్యక్షులు దామర్ల రాజు, తోట పార్థసారథి, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, కారంపూడి అంకమ్మరావు, సైనాదం శ్రీనివాస్, కౌతవరపు శ్రీను, వంగర రమేష్, బట్టు శిదానందశాస్త్రీ, టీడీపీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావు, జంజనం వెంకట సుబ్బారావు, జంజనం శ్రీనివాసరావు, బూదాటి శ్రీను వంగర హనుమాన్, దివి లక్ష్మి, చిలకా వెంకటేశ్వర్లు, తాడిచర్ల వీరన్న, దామర్ల పద్మజ, , క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణులు ఆకుకూరలు వాడాలి




**తెనాలి రూరల్ న్యూస్:** తల్లుల పోషణ మాసోత్సవ సందర్భంగా రక్త హీనత తల్లులు గర్భిణులు సి విటమిన్ ఉన్న 22 రకాల ఆకు కూరలు ముఖ్యంగా "మునగ" ఆకు అందించిలని జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ ఉమాదేవి అన్నారు, ఆమె మంగళవారం కొలకలూరు, హాఫ్ పేట లో రక్తహీనతున్న తల్లులకు కలసి ఆకుకూరలను తమ ఆరోగ్యానికి వివరించినారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత, ఆరోగ్య కార్యకర్త డా ఎంసుబ్బారావు, అంగన్వాడీ సూపర్ వైజర్లు హిమబిందు, ఇందు,సరోజని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శాస్త్రవేత్త నాయుడమ్మ స్మారక అవార్డు ప్రధానం

**తెనాలి టౌన్ న్యూస్:** సాధారణ కుటుంబంలో జన్మించిన యలవర్తి నాయుడమ్మ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా. ఎదిగారని. నేటి విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని. పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని రామకృష్ణ కవి కళాక్షేత్రం. లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును చెన్నైకి చెందిన ప్రముఖ. వ్యాపారవేత్త, ఎన్పిఎల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మోటుపల్లి




ప్రసన్నకుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, యలవర్తి నాయుడమ్మ తెనాలి సమీపంలోని.యలవర్రు,గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారని, చిన్నతనం నుండి కూడా విద్యయందు ఎంతోఆసక్తి కనబరిచే వారిని,ఆ ఆసక్తి తోనే, %ౖతీశీస్త్రతీవం౦అజవ% గా ఏదిగారని, అయన తెలిపారు.సభకు అధ్యక్షత వహించిన, డా౹౹యలవర్తి నాయడమ్మ సైన్స్%డ%టెక్నాలజీ ఫౌండేషన్ చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు మాట్లాడుతూ,యలవర్తి నాయడమ్మ జీవితం, యువ శాస్త్రవేత్త లకు ఆదర్శం అని పేర్కొన్నారు.సభకు ఆత్మీయ అతిధులుగా, చెన్నై కి చెందిన, డా౹౹ఎస్వర్ణ వి. కాంత్, (చీఫ్ సింటిస్ట్ –సియల్ఆర్ఐ, చెన్నై), కొత్త సుబ్రహ్మణ్యం (వైస్ చైర్మన్–డా౹౹యలవర్తి నాయడమ్మ, సైన్స్%డ%టెక్నాలజీ ఫౌండేషన్ )పాల్గొన్నారు. ముందుగా నాయడమ్మ చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సన్మాన గ్రహిత మోటుపల్లి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, డా౹౹యలవర్తి నాయడమ్మ, అవార్డును, అయన ప్రాంతం లోనే, అందుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం నాయడమ్మ జీవితం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు.